


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 108 శనివారం 19 సెప్టెంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

# భూమిపై సంపూర్ణ హక్కులతో పట్టాలివ్వనున్న సీఎం

**● 28,445 కుటుంబాలకు ఇంటి హక్కు ● 399 ఎకరాల్లో 19,33,853 చదరపు గజాల క్రమబద్ధీకరణ ● 40 ఏళ్ల పెండింగ్ సమస్యకు పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వం ● విశాఖలో రేపు పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**



40 ఏళ్లుగా తమ ఇళ్లపై పూర్తి హక్కుల కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద, మధ్య తరగతి కుటుంబాల కల సాకారం కానుంది. విశాఖపట్నం వేదికగా శనివారం చారిత్రక ఘట్టం ఆవిష్కృతమవుతోంది, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని ఏళ్లుగా నివసిస్తున్న 28,445 కుటుంబాలకు ఆ స్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హక్కుదారు పట్టాలను పంపిణీ చేయనున్నారు, దీని విలువ రూ.8,874 కోట్లు. మొత్తం 399 ఎకరాల భూమిని క్రమబద్ధీకరిస్తూ 19,33,853 చదరపు గజాలను పేద కుటుంబాలకు హక్కులు కల్పించనున్నారు, విశాఖలో ఇంత పెద్ద ఎత్తున క్రమబద్ధీకరణ చేపట్టి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి,ఇల్లు నిర్మించుకుని దశాబ్దాలుగా అందులో నివసిస్తున్నా.. ఆ ఇంటి స్థలంపై పూర్తి హక్కు లేకపోవడం అనేక కుటుంబాలను వేధిస్తోన్న సమస్య, పట్టా లేకపోవడంతో ఆస్తిని పూర్తిస్థాయిలో అనుభవించలేని పరిస్థితి.. మిగతా2లో



# విశాఖకు ఐటీ కళ

**చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలు**

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు భేటీ
- రూ.526.25 కోట్ల విలువైన 10 ఐటీ ప్రాజెక్టులకు ఆమోదముద్ర
- విశాఖలో భారీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్
- కొత్త ప్రాజెక్టులతో వేల సంఖ్యలో పెరగనున్న ఉపాధి అవకాశాలు
- విశాఖను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు

ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలిపే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి రూ.526.25 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే 2లో

# మౌనం వీడి సమాచారం ఇవ్వండి

**'బ్రేక్ ద సైలెన్స్'ను ప్రజా ఉద్యమంగా మార్చాలి**
**డ్రగ్స్ సమాచారాన్ని 1972కు అందించండి**
**సమాచారం ఇవ్వండి.. వివరాలు గోప్యంగా ఉంచుతాం**
**గంజాయి సాగు కట్టడిలో గణనీయమైన పురోగతి**
**మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి కుటుంబం భాగస్వామి కావాలి: హోంమంత్రి వంగలపూడి అనిత**






రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మాదకద్రవ్యాల బారిన పడుతున్న పిల్లలు, యువతకు సకాలంలో సహాయం అందించేందుకు ఏపీ ఈగల్ చేపట్టిన 'బ్రేక్ ద సైలెన్స్--మౌనం వీడి సమాచారం ఇవ్వండి' కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు... శుక్రవారం మంగళగిరి నగర పరిధిలోని ఈగల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2లో

# ఏపీకి ఐటీ, క్వాంటం కంపెనీల క్యూ..

**వేల ఉద్యోగాలకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్**

- ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషితో ఏపీకి తరలివస్తున్న టెక్ కంపెనీలు
- రూ.526 కోట్ల పెట్టుబడులతో 10 ఐటీ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం
- విశాఖలో డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ భారీ ఆపరేషన్స్ సెంటర్ల ఏర్పాటు
- అమరావతి కేంద్రంగా క్వాంటం టెక్నాలజీ హబ్.. రూ.2,700 కోట్లతో సృష్టి క్వాంటం సంస్థ

2



# శ్రీశైలం మల్లన్న సేవలో...

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

- ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేను ఆహ్వానం పలికిన ఈవో శ్రీనివాసరావు



2



వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# భూమిపై సంపూర్ణ హక్కులతో పట్టాలివ్వనున్న సీఎం

బదలాయించుకోక... భవిష్యత్తుపై భరోసా లేకపోవడం వంటి సమస్యలకు కూటమి ప్రభుత్వం ఫుల్ స్టాప్ పెట్టింది, శనివారం సీఎం చంద్రబాబు చేపట్టనున్న ఇళ్ల పట్టాల పంపిణీతో ఇన్నాళ్లూ పడిన కష్టాలు గట్టెక్కనున్నాయి. విలువైన ఆస్తి, భవిష్యత్తుకు భద్రత, పిల్లలకు వారసత్వ సంపద, ఆత్మగౌరవం, భరోసా కల్పించేలా అంగరంగ వైభవంగా విశాఖలో ఇళ్ల పట్టాల పంపిణీని ప్రభుత్వం చేపట్టనుంది. పేదవాడికి ఇల్లు ఉండడమే కాదు... ఆ ఇంటిపై పూర్తి హక్కు ఉండాలన్నది ప్రభుత్వ విధానం, దానికి అనుగుణంగానే 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించింది.. కొన్ని జీవోలను కూడా జారీ చేసింది.. కొంత మందికి పట్టాలు ఇచ్చింది, అయితే ప్రభుత్వం మారడంతో ఆ సమస్యకు పూర్తి స్థాయి పరిష్కారం దక్కలేదు, 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం మళ్లీ ఈ సమస్యపై దృష్టి సారించింది. సీఎం చేపట్టిన జిల్లా సమీక్షల్లో కూడా ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ ద్వారా హక్కులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు, దీంతో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపుతూ విశాఖలో భారీ స్థాయిలో పట్టాల పంపిణీకి రంగం సిద్ధమైంది,ప్రస్తుతం విశాఖలో చేపడుతున్న క్రమబద్ధీకరణలో గాజువాక నుంచి భీమిలి వరకు పలు ప్రాంతాల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. విశాఖ రూరల్‌లో అత్యధికంగా 9,261 కుటుంబాలు లబ్ధి పొందనుండగా.. ములగాడలో 4,213, గాజువాకలో 4,353, గోపాలపట్నంలో 3,253, పెందుర్తిలో 2,722, పెదగంట్యాడలో 1,910, మహారాణిపేటలో 1,235, సీతమ్మధారలో 668, భీమిలిలో 464, ఆనందపురంలో 349, పద్మనాభంలో 17 కుటుంబాలకు హక్కులు కల్పించనున్నారు, ప్రపంచస్థాయి నగరంగా విశాఖను అభివృద్ధి చేసే కార్యక్రమాల్లో వేగం పెంచుతూ.. ఆ అభివృద్ధిలో సామాన్య కుటుంబాలను భాగస్వాములను చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గ్లోబల్ సంస్థలను విశాఖకు తీసుకురావడం, పెట్టుబడులు--ఉద్యోగ అవకాశాలను పెంచడం వంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. పేద కుటుంబాలకు ఆస్తిపై హక్కు, భవిష్యత్తుపై భరోసా కల్పించడం ద్వారా అభివృద్ధి ఫలాలు సామాన్యుడి ఇంటి గడపకు చేరేలా చర్యలు చేపడుతోంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. తమకంటూ పూర్తి హక్కులతో సొంతిల్లు ఉండాలనేది ప్రతి ఒక్క కుటుంబ కల. అలాంటి వేల మంది కలను నిజం చేసేందుకు విశాఖ వస్తున్నా అంటూ ముఖ్యమంత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కార్యక్రమం కాదని... 28 వేల కుటుంబాలకు వారి నివాసాలపై పూర్తి హక్కు కల్పించే చరిత్రాత్మక సందర్భమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పట్టాతో ప్రతి కుటుంబానికి ఒక విలువైన ఆస్తి దక్కుతుందని... భవిష్యత్తుకు భద్రత కలుగుతుందని.... బిడ్డలకు వారసత్వ సంపద లభిస్తుందని... ఆత్మగౌరవం, భరోసా దక్కుతుందని సీఎం వెల్లడించారు. దశాబ్దాలుగా నివసిస్తున్న ఇంటిపై హక్కు కోసం ఎదురుచూసిన ప్రతి కుటుంబంలో ఆనందం చూడటమే ప్రభుత్వానికి నిజమైన సంతృప్తి అని ముఖ్యమంత్రి చెప్పారు.

# మౌనం వీడి సమాచారం ఇవ్వండి

ఈగల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని తల్లిదండ్రులు, ప్రజలు ఎలాంటి భయసంకోచాలు లేకుండా అందించాలని, సమాచారం ఇచ్చేవారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆమె స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) గత 21 నెలల్లో మాదకద్రవ్యాల నియంత్రణలో గణనీయమైన పురోగతి సాధించిందని హోంమంత్రి అనిత అభినందించారు. ఈగల్ ప్రస్తుత పురోగతి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.

**గంజాయి సాగును అరికట్టడంలో పురోగతి**

గత 21 నెలలుగా ఏపీ ఈగల్ చీఫ్ ఐజీపీ ఆకే రవికృష్ణ నేతృత్వంలో ఈగల్ బృందం పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో సమన్వయంతో పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును గణనీయంగా తగ్గించిందని హోంమంత్రి తెలిపారు. వేల ఎకరాల్లో సాగవుతున్న గంజాయి పంటకు ప్రత్యామ్నాయంగా అవకాడో, రాంబుటన్ వంటి అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు.గంజాయి సాగును నియంత్రించడంలో సాధించిన పురోగతి నేపథ్యంలో ఇకపై గంజాయి రవాణా, పంపిణీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హోంమంత్రి సూచించారు. సాగు నుంచి రవాణా వరకు మొత్తం సరఫరా వ్యవస్థను ఛేదించేలా సమగ్ర కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.కేసుల దర్యాప్తు పకడ్బందీగా ఉండాలి రాష్ట్రంలో ఇప్పటివరకు 3,000కు పైగా ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 17 కేసుల్లో కఠిన శిక్షలు ఖరారయ్యాయని హోంమంత్రి వివరించారు. మాదకద్రవ్యాల కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా దర్యాప్తులో ఎలాంటి లోపాలకు తావులేకుండా పక్కా సాక్ష్యాధారాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. శిక్షల శాతాన్ని మరింత పెంచేలా పోలీస్, న్యాయ విభాగాల మధ్య సమన్వయం పెంచా లని సూచించారు.వచ్చే ఏడాదికి స్పష్టమైన లక్ష్యాలతో 'వన్ ఇయర్ యాక్షన్ ప్లాన్' రూపొందించాలని, ప్రతి నెలా చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతిపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నషా ముక్త్ భారత్' కార్యక్రమంతో రాష్ట్రస్థాయి చర్యలను అనుసంధానం చేసి విద్యాసంస్థలు, యువతను విస్తృతంగా భాగస్వాములను చేయాలని తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతోనే మాదకద్రవ్యాల నిర్మూలనమాదకద్రవ్యాల నియంత్రణ కేవలం ప్రభుత్వ శాఖలు, పోలీసుల బాధ్యత మాత్రమే కాదని హోంమంత్రి అనిత అన్నారు. ప్రతి కుటుంబం, ప్రతి తల్లిదండ్రి, ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు మాదక ద్రవ్యాల నిర్మూలనలో





భాగస్వామి కావాలని కోరారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.'సాగు రహిత స్థితి నుంచి రవాణా రహిత స్థితికి, అక్కడి నుంచి సరఫరా వ్యవస్థను విచ్ఛిన్నం చేయడం ఒకవైపు.. అవగాహన, డీ-అడిక్షన్, పునరావాసం ద్వారా మాదకద్రవ్యాల డిమాండ్‌ను తగ్గించడం మరోవైపు.. ఈ రెండు అంశాలను సమగ్రంగా అమలు చేసి మాదకద్రవ్య రహిత రాష్ట్రాన్ని నిర్మిస్తాం' అని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

**సమగ్ర వ్యూహంతో ఈగల్**

ఏపీ ఈగల్ చీఫ్ ఐజీపీ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణకు నివారణ, గుర్తింపు, అమలు, పునరావాసం, భాగస్వామ్యం అనే ఐదు అంశాలతో సమగ్ర వ్యూహాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 'ఆపరేషన్ చైతన్యం' ద్వారా 2025--26లో 29,839 ఎకరాల్లో గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా 29,978 మంది రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, జీవనోపాధి కార్యక్రమాలను అందించినట్లు వెల్లడించారు. రవాణా, పంపిణీ వ్యవస్థను అడ్డుకునేందుకు 'ఆపరేషన్ వజ్ర ప్రహార్', 'సేఫ్ క్యాంపస్ జోన్', 'ఆపరేషన్ ఈగల్ ఆన్ ట్రైన్స్', 'ఆపరేషన్ గరుడ' వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. హాట్‌స్పాట్లు, విద్యాసంస్థల పరిసరాలు, రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. ప్రిస్క్రిప్షన్ మందుల అక్రమ విక్రయాలపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌తో కలిసి ఆపరేషన్ గరుడ ద్వారా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.కేసులను కేవలం మాదకద్రవ్యాల స్వాధీనానికి పరిమితం చేయకుండా నెట్‌వర్క్‌ను ఛేదించడం, ఆర్థిక లావాదేవీలను గుర్తించడం, ఆస్తుల స్వాధీనం, నిధుల నిలుపుదలపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 17 ఎన్‌డీపీఎస్ కేసుల్లో రూ.10.18 కోట్ల విలువైన ఆస్తులు, నిధులను సీజ్ లేదా ఫ్రీజ్ చేసినట్లు వెల్లడించారు.స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేస్తున్నట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థులకు అవగాహన యువత, విద్యార్థులను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా 40 వేలకుపైగా ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, 74 వేలకుపైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఐజీపీ తెలిపారు. వీటి ద్వారా 20 లక్షల మందికి పైగా విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. మాదకద్రవ్యాల బారిన పడిన వారిని ముందుగానే గుర్తించి కౌన్సెలింగ్, పరీక్షలు, చికిత్స, పునరావాసం ద్వారా తిరిగి సాధారణ జీవనంలోకి తీసుకువచ్చే విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. 1972 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలి మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ప్రజలు భయపడకుండా అందించేందుకు 1972 డ్రగ్స్ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉందని ఆకే రవికృష్ణ తెలిపారు. 'బ్రేక్ ద సైలెన్స్--మౌనం వీడి సమాచారం ఇవ్వండి' కార్యక్రమం ద్వారా ప్రజలు ముందుకు వచ్చి మాదకద్రవ్యాలపై సమాచారాన్ని అందించాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

**సాంకేతికతతో ఈగల్ 2.0**

తెలంగాణ, కేరళ, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు తదితర పొరుగు రాష్ట్రాలతో అంతర్‌రాష్ట్ర సమన్వయాన్ని పెంచి నిఘా సమాచారాన్ని పరస్పరం పంచుకుంటున్నామని ఐజీపీ తెలిపారు. డ్రోన్ నిఘా, జీఐఎస్, హాట్‌స్పాట్ మ్యాపింగ్, ఉపగ్రహ సమాచారం, కే--9 బృందాల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా లి'ఈగల్ 2.0'లిను రూపొందించి సింథటిక్ డ్రగ్స్, ప్రాసిక్యూషన్, డిమాండ్ తగ్గింపు, పరిశోధన విభాగాలను మరింత బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ, ప్రజలు, యువత, తల్లిదండ్రులు, రైతులు, విద్యాసంస్థలు, వివిధ ప్రభుత్వ శాఖలు సమష్టిగా పనిచేసినప్పుడే మాదకద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**క్రీడాకారులు, సిబ్బందికి పురస్కారాలు**

కార్యక్రమంలో ఇటీవల జరిగిన ఏపీ తొలి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన 16 మందికి 41 పతకాలను హోంమంత్రి వంగలపూడి అనిత అందజేశారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 32 మంది సిబ్బందికి ఈగల్ ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేశారు.కార్యక్రమంలో ఈగల్ ఆపరేషన్స్ ఎస్పీ మహేశ్వర రాజు, ఈగల్ అడ్మిన్ ఎస్పీ స్వరూప రాణి, డీఎస్పీలు త్రినాథ్, సింగయ్య, ప్రత్యేక పీపీ శైలజ, ఏఏఓ జయలక్ష్మి, సీఏఓ వాణి, సీఐలు రవీంద్ర, రవి, విక్టర్, కళ్యాణి, రుద్ర రమేష్, ఆర్ఐలు రాంబాబు, నాగార్జునతో పాటు ఎస్ఐలు, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనాలోచిత నీటి నిర్వహణతో రైతాంగానికి తీరని ద్రోహం

ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న సాగునీటి ఎద్దడి, తీవ్ర వర్షాభావ పరిస్థితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనాలోచిత విధానాలే కారణమని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత సాకే శైలజానాథ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కృష్ణా, గోదావరి నదుల నీటి నిర్వహణను లోపభూయిష్టంగా మార్చి రాష్ట్ర రైతాంగానికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ఇప్పటికీ 'వ్యవసాయం దండగ' అనే పాత ఆలోచనా ధోరణిలోనే చంద్రబాబు ఉన్నందున రైతు అనుభవించే కష్టాలు, కన్నీళ్లు ఆయనకు కనిపించడం లేదని విమర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టు కింద సాగయ్యే వేలాది ఎకరాల పంట భూములు నీళ్లు లేక బీడులుగా మారాయని, రాష్ట్రంలో ఏర్పడింది ప్రకృతి సిద్ధమైన ఎల్‌నినో కాద ని, ముమ్మాటికీ ఇది 'ఎల్లోనినో' అని శైలజానాథ్ దుయ్యబట్టారు. శ్రీశైలం జలాశయం జలకళతో ఉందంటూ యెల్లో మీడియా భజన చేస్తోందని, అంతగా నీళ్లు ఉంటే గ్రేటర్ రాయలసీమకు ఆరుతడి పంటలకు కూడా నీటిని ఎందుకు విడుదల చేయడంలేదని ప్రశ్నించారు. శ్రీశైలంలో నీటిమట్టం 840 అడుగులకు పడిపోతే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా నీరు ఇచ్చే అవకాశం ఉండదని హెచ్చరించారు. నెల్లూరు బ్యారేజీ కింద వరి పైరుతో పాటు, రాయలసీమలో ఎండిపోతున్న చీనీ, అరటి తోటలు, శనగ పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. వెలిగొండ, పోలవరం వద్ద చంద్రబాబు సాష్టాంగ నమస్కారాలు చేయడం తప్ప, పంట పొలాలకు సాగునీరు ఇచ్చిన దాఖలాలు లేవని, ఆఖరికి పోలవరం ప్రాజెక్టును రిజర్వాయర్ నుంచి బ్యారేజీగా మార్చేసి ప్రజలకు ద్రోహం చేశారని ఆరోపించారు. పక్కనున్న తెలంగాణ, కర్ణాట క రాష్ట్రాలు రైతులకు సాగునీరు అందిస్తుంటే, ఏపీలో ఎందుకు ఇవ్వడంలేదని నిలదీశారు. సీమ ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాయలసీమకు నీటిని విడుదల చేయించాలని పిలుపునిచ్చారు.

# విశాఖకు ఐటీ కళ..

ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలిపే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి రూ.526.25 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే 10 ఐటీ ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేశారు. ఈ ప్రాజెక్టులన్నీ ప్రధానంగా విశాఖపట్నం కేంద్రంగా రానుండటంతో, నగరం త్వరలో గ్లోబల్ టెక్ హబ్‌గా మారనుంది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయని, దీని ఫలితంగానే తాజా పెట్టుబడులు వస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో రెండు భారీ సంస్థలు విశాఖలో తమ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాయి. ప్రముఖ గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్, రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. అదేవిధంగా, ప్రముఖ ఫైనాన్స్ సంస్థ ముత్తూట్ ఫిన్‌కార్ప్ రూ.100 కోట్ల పెట్టుబడితో ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యకలాపాల కోసం 2,400 సీట్లతో మరో భారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. ఈ రెండు కంపెనీల రాకతోనే దాదాపు 5,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. మొత్తం 10 ఐటీ ప్రాజెక్టులకు బోర్డు ఆమోదం తెలపగా, వీటిలో 7 ప్రాజెక్టులు అత్యాధునికమైన క్వాంటం టెక్నాలజీకి సంబంధించినవి కావడం విశేషం. ఈ నిర్ణయాలతో విశాఖపట్నం ఐటీ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, యువతకు భారీ ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

## ఏపీకి ఐటీ, క్వాంటం కంపెనీల క్యూ..

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో రాష్ట్రానికి దిగ్గజ ఐటీ, ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలు భారీ ఎత్తున తరలివస్తున్నాయి.శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం ఇందుకు నిదర్శనంగా నిలిచింది. ఈ భేటీలో రూ.526.25 కోట్ల పెట్టుబడులతో 8,896 ఉద్యోగాలు కల్పించే 10 కీలక ఐటీ ప్రాజెక్టులకు, అలాగే క్వాంటం టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టించగల పలు ప్రాజెక్టులకు బోర్డు ఆమోదముద్ర వేసింది.

**విశాఖకు ఐటీ కళ.. అమరావతిలో క్వాంటం విప్లవం**

ఐటీ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన చొరవతో విశాఖపట్నం మరోసారి ఐటీ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా మారుతోంది. తాజాగా జరిగిన ఎస్ఐపీబీ భేటీలో అంతర్జాతీయ దిగ్గజ సంస్థ డెలాయిట్, విశాఖలో రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఆమోదం లభించింది. అదేవిధంగా, ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ ముత్తూట్ ఫిన్‌కార్ప్ రూ.100 కోట్ల పెట్టుబడితో వైజాగ్‌లో "ఇంటిగ్రేటెడ్ హబ్ ఏఐ ఓ టెక్ ట్రైనింగ్ సెంటర్"ను నెలకొల్పనుంది. ఈ కేంద్రం ద్వారా 2,400 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మరోవైపు, రాజధాని అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ఇందులో భాగంగా సృష్టి క్వాంటం ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,700 కోట్ల భారీ పెట్టుబడితో క్వాంటం కంప్యూటింగ్ హార్డ్‌వేర్, నానోఫ్యాబ్రికేషన్ తయారీ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఒక్క ప్రాజెక్టుతోనే దాదాపు 3,000 ఉద్యోగాలు రానున్నాయి. వీటితో పాటు క్వాంటం కోడాన్, అరోహాక్ టెక్నాలజీస్, ట్రైక్వాంటా లాబ్స్, ఫోటాన్‌కోర్ సిస్టమ్స్, వెరిడేటా హెల్త్ వంటి సంస్థలు కూడా అమరావతిలో తమ కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. ఈ కంపెనీల రాకతో క్వాంటం ఏఐ, డ్రగ్ డిస్కవరీ, ఫోటోనిక్స్ క్వాంటం రీసెర్చ్ వంటి అత్యాధునిక రంగాల్లో రాష్ట్ర యువతకు ఉజ్వల అవకాశాలు లభించనున్నాయి.

# శ్రీశైలం మల్లన్న సేవలో... శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి






శ్రీశైలం సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

అష్టాదశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యేకు శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాజగోపురం వద్ద ఆలయ వేద అర్చక స్వాములు, అధికారులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. దర్శన అనంతరం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి శ్రీ స్వామి, అమ్మవార్ల గర్భాలయంలో ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భ్రమరాంబ అమ్మవారి ఆలయ ప్రాకారం లోని మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, అర్చక స్వాములు తీర్థప్రసాదాలను సమర్పించారు. దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, లడ్డూ ప్రసాదాలతో పాటు శ్రీశైల మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్ల శోభాయమానమైన జ్ఞాపికన అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ శ్రీశైలం ఇంచార్జి వై.యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రమణ లతో పాటు దేవస్థానం అధికారులు, అర్చక బృందం మరియు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# సంపాదకీయం

## ఓబీసీలకు మరో పోరాటం తప్పదు!



భారతదేశంలో అసమానత గురించి మాట్లాడినప్పుడల్లా పేదరికం, నిరుద్యోగం, ఆదాయం వంటి అంశాలే ఎక్కువగా చర్చకు వస్తాయి. కానీ అంతకంటే ముఖ్యమైన ప్రశ్నలు వేరే ఉన్నాయి. దేశ సంపద ఎవరి చేతుల్లో ఉంది? పెద్ద వ్యాపారాలు, ప్రైవేటు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, మీడియా సంస్థలు ఎవరి ఆధీనంలో ఉన్నాయి? భారీ మైనింగ్, రోడ్లు, విద్యుత్, రక్షణ, సాగునీటి కాంట్రాక్టులు ఎవరికి దక్కుతున్నాయి? సుప్రీంకోర్టు, హైకోర్టులు, విశ్వవిద్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ అత్యున్నత అధికార పదవుల్లో ఎవరి ప్రాతినిధ్యం ఎంత?-- ఈ అంశాలు పెద్దగా చర్చకు రావటం లేదు.దేశంలోని అత్యంత ధనికులైన ఒక శాతం మంది దాదాపు 40శాతం సంపదను కలిగి ఉండగా, దిగువన ఉన్న 50శాతం ప్రజల చేతుల్లో కేవలం 3శాతం సంపద మాత్రమే ఉన్నది. కానీ ఈ ఆర్థిక అసమానతకు సామాజిక రూపం ఏమిటో సమగ్ర సమాచారం లేదు. సంపదలో ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు, ఇతర సామాజిక వర్గాల వాటా ఎంత? అవకాశాల్లో వారి శాతం ఎంత? అధికార వ్యవస్థల్లో ఎవరు ముందున్నారు? ఎవరు వెనుకబడ్డారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగేదే నిజమైన కులగణన. అందుకే కులగణనను కేవలం 'ఎవరు ఏ కులానికి చెందినవారు? వారి మొత్తం జనాభా ఎంత?' అనే ఫక్తు సంఖ్యగా చూడటం పొరపాటు. సమగ్ర సామాజిక, ఆర్థిక ప్రాతిపదిక దృష్టితో చేపట్టే కులగణనే భారత సమాజానికి ఒక ఎక్స్‌రేలా ఉపయోగపడుతుంది.ఈ అంశాన్ని గత కొన్నేళ్లుగా రాహుల్‌గాంధీ జాతీయ రాజకీయ చర్చలోకి తెచ్చారు. కుల గణనను కేవలం జనాభా లెక్కల అంశంగా కాకుండా ప్రాతినిధ్యం, అవకాశాలు, అధికారంలో వాటా అనే ప్రశ్నగా ఆయన నిలబెట్టారు. దేశ జనాభాలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు ఎంతమంది? ప్రభుత్వంలో, ఉన్నత విద్యలో, న్యాయవ్యవస్థలో, మీడియా, కార్పొరేట్ రంగాల్లో వారి వాటా ఎంత? అనే ప్రశ్నలను ఆయన పదేపదే సంధిస్తున్నారు. 'దేశానికి ఎక్స్‌రే అవసరం' అన్న రాహుల్‌గాంధీ వాదన వెనకున్న భావన సరిగ్గా ఇదే. రాహుల్‌గాంధీ నిరంతరంగా కులగణన అవసరాన్ని నొక్కివక్కాణించడంతోపాటు, బిహార్, తెలంగాణ రాష్ట్రాలు కుల ఆధారిత సర్వేలు నిర్వహించడంతో రాబోయే జనగణనలో కులగణన చేపడతానని మోదీ ప్రభుత్వం ప్రకటించాల్సి వచ్చింది. అప్పటివరకూ కులగణనపై వ్యతిరేక వైఖరితో ఉన్న బీజేపీ తీసుకున్న 'యూటర్న్' ఇది. ఆనాడు బిహార్‌లోని ఓబీసీ--ఈబీసీ ఓటర్లను ఆకర్షించడం కూడా బీజేపీ నిర్ణయం వెనక రాజకీయ కారణాల్లో ఒకటి కావచ్చు.తెలంగాణలో సర్వేకు ముందుగా వివిధ సామాజిక వర్గాలు, సంఘాలు, నిపుణులు, సంబంధిత వర్గాలతో విస్తృతంగా సంప్రదింపులు జరిగాయి. ఏ ప్రశ్నలు అడగాలి? ఏయే సామాజిక--ఆర్థిక అంశాలను నమోదు చేయాలి? కుల గుర్తింపును ఎలా నమోదు చేయాలి? అనే విషయాలపై సూచనలు తీసుకున్నారు. ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన గెజిట్లలో ఉన్న కులాల జాబితాలను ఆధారంగా తీసుకుని వాటిని పద్ధతిగా వర్గీకరించారు. ప్రతి కులానికి ఒక ప్రత్యేక కోడ్ కేటాయించారు. ఒకే కులానికి ప్రాంతాల వారీగా వాడే వేర్వేరు పేర్లు, ఉపకులాల పేర్లు, స్థానిక పేర్లు, సమానార్థక పేర్లను గుర్తించి అవన్నీ సంబంధిత కులానికి కేటాయించిన అదే కోడ్ కిందకు వచ్చేలా వ్యవస్థ రూపొందించారు. ఉదాహరణకు రజక, చాకలి, వన్నార్ వంటి వేర్వేరు పేర్లు ఒకే సామాజిక వర్గానికి సంబంధించినవిగా గుర్తించినప్పుడు అవి వేర్వేరు లెక్కలుగా విడిపోకుండా ఒకే ప్రామాణిక కోడ్ కింద నమోదయ్యేలా చేశారు. తెలంగాణలో సేకరించిన డేటాను కేవలం జనాభా లెక్కలుగా కాకుండా విద్య, ఉపాధి, జీవనోపాధి, ఆస్తులు, వ్యాపార యాజమాన్యం, సామాజిక స్థితి, ప్రాతినిధ్యం వంటి సూచికలతో విశ్లేషించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అధ్యక్షతన నిపుణుల కమిటీ ఈ విశ్లేషణను చేపట్టి నివేదికను విడుదల చేసింది. 2026 ఆగస్టు 14న కేంద్రం విడుదల చేసిన సెన్సెస్ 2027 షెడ్యూలులోని కులం ప్రశ్న రూపకల్పనలోనే ప్రధాన సమస్య (లోపం) ఉంది. ఎస్సీ, ఎస్టీల విషయంలో అధికారికంగా గుర్తించిన జాబితాల ఆధారంగా క్రమబద్ధమైన వర్గీకరణకు అవకాశం ఉండగా, ఓబీసీలూ ఇతర కులాల విషయంలో మాత్రం వ్యక్తి చెప్పిన కులం పేరును ఓపెన్ టెక్స్ట్‌గా నమోదు చేసే విధానాన్ని ప్రతిపాదించారు. ఇది ఓబీసీలకు అన్యాయం చేసే కపట నాటకంగా కనిపిస్తున్నది. 2011 సామాజిక, ఆర్థిక కుల సర్వేలో 46 లక్షలకు పైగా వేర్వేరు కులాలు నమోదు కావడం ఇందుకు ఉదాహరణ. భారతదేశంలో 46 లక్షల కులాలు లేవు. ఒకే కులం వేర్వేరు పేర్లతో, ఉపకులాల పేర్లతో, ప్రాంతీయ పేర్లతో, సమానార్థక పేర్లతో నమోదు కావడంతో లెక్కలు విపరీతంగా చీలిపోయాయి.

# జీఎస్టీ వసూళ్లలో బాపట్ల జిల్లా దూసుకెళ్లింది

**-160 శాతం లక్ష్యం సాధన.. పన్నుల వసూళ్లతోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**

బాపట్ల,సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం



వాణిజ్య పన్నులను సక్రమంగా వసూలు చేస్తేనే ప్రభుత్వం అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వి. అన్నారు. వాణిజ్య పన్నుల వసూళ్లపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం బాపట్ల కలెక్టరేట్‌లోని న్యూ వీసీ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్షించారు.జీఎస్టీ పన్నుల వసూళ్లలో బాపట్ల జిల్లా 160 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే బాపట్ల జిల్లా 100 శాతం లక్ష్యాన్ని అధిగమించి జీఎస్టీ వసూళ్లలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. నిర్దేశించిన లక్ష్యానికి అదనంగా 60 శాతం వసూళ్లు సాధించడంతో జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. గత వారంలో ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో జీఎస్టీ వసూళ్లపై చర్చ జరిగినట్లు చెప్పారు.గత మూడు నెలల్లో జిల్లాకు రూ.9.38 కోట్ల ఆదాయం లభించిందని కలెక్టర్ వెల్లడించారు. మార్కెట్ ఆదాయం కూడా పెరిగినట్లు తెలిపారు. ప్రొఫెషనల్ ట్యాక్స్ ద్వారా ఏడాదికి రూ.55 లక్షలు వసూలు చేయాలనే లక్ష్యం ఉండగా, ఇప్పటికే రూ.41.8 లక్షల ఆదాయం సమకూరిందన్నారు. పన్నుల వసూళ్లలో నిబంధనలను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పన్నులు చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, భారతదేశ చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. పన్నుల వసూళ్లలో ఎలాంటి మినహాయింపులు ఉండరాదని స్పష్టం చేశారు. వాణిజ్య పన్నులు, ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.పన్నులు వసూలు కాని ప్రాంతాలను గుర్తించి డికాయ్ ఆపరేషన్లు చేపట్టాలని సూచించారు. పన్నులు ఎలా చెల్లించాలి, ఎందుకు చెల్లించాలి, పన్నులు చెల్లించకపోతే ఎదురయ్యే నష్టాలు ఏమిటనే అంశాలపై వాణిజ్య రంగంలోని వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. పౌరులు బాధ్యతగా పన్నులు చెల్లించినప్పుడే ప్రభుత్వానికి ఆదాయం సమకూరు తుందని, ఆ ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలకు ప్రభుత్వం వినియోగిస్తుందని వివరించారు. జీఎస్టీ చెల్లింపులు, పన్నుల వసూళ్లపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచిం చారు. పన్నుల చెల్లింపులకు సంబంధించి ప్రజలకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసేందుకు జిల్లా కేంద్రంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిబంధనలు, చటాలు అమలయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఎం. కనికరెడ్డి, ఎం. మల్లికార్జున్, డీపీఓ ప్రభాకర్‌రావు, పరిశ్రమల శాఖ జీఎం రామకృష్ణ, కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మసాజ్ సెంటర్లపై పోలీసుల ఆకస్మిక దాడులు

**-స్పా ముసుగులో అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ముమ్మరం..**

**-ముగ్గురు మహిళలు, ఓ వ్యక్తి అదుపులో**

నరసరావుపేట,సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

నరసరావుపేటలో మసాజ్, స్పా సెంటర్ల నిర్వహణపై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. పట్టణంలోని ఓ మసాజ్ సెంటర్‌పై శుక్రవారం ఆకస్మికంగా దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తితో పాటు ముగ్గురు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. మరో రెండు ప్రాంతాల్లోనూ ఇదే తరహా కార్యకలాపాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది.పట్టణంలో మసాజ్, స్పా సెంటర్ల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగుతున్నాయన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఓ మసాజ్ సెంటర్‌పై ఆకస్మికంగా దాడి చేసి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఓ వ్యక్తితో పాటు ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారిని పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది.స్పా సెంటర్ ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న సమాచారంతోనే ఈ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. సెంటర్ నిర్వహణ వెనుక ఎవరున్నారు? అనుమతులు, నిర్వహణ విధానం నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? అక్కడ ఎలాంటి కార్యకలాపాలు సాగుతున్నాయనే కోణాల్లో పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా నరసరావుపేట పట్టణంలో మరో రెండు ప్రాంతాల్లోనూ ఇదే తరహా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చినట్లు డీఎస్పీ వెల్లడించినట్లు సమాచారం. దీంతో ఆయా సెంటర్లపైనా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. సెంటర్ల అనుమతులు, నిర్వహణ తీరును పరిశీలించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు జరుగుతున్నాయా అనే అంశంపై పోలీసులు దృష్టి సారించారు.స్పా, మసాజ్ సెంటర్ల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించినట్లు సమాచారం. చట్టవిరుద్ధ కార్యకలా పాలకు ఎవరైనా పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేసినట్లు తెలిసింది.మరోవైపు పోలీసులకు మామూళ్లు అందుతున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నప్పటికీ, దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ వెలువడలేదు. ఈ ఆరోపణలపై పోలీసుల నుంచి స్పష్టమైన వివరణ రావాల్సి ఉంది. తాజా దాడి నేపథ్యంలో పట్టణంలోని ఇతర స్పా, మసాజ్ సెంటర్లపైనా పోలీసుల నిఘా మరింత పెరగడంతో అసలు వ్యవహారం దర్యాప్తులో ఎలాంటి వివరాలు వెలుగులోకి వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.




# గుంటూరు సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**-తాగునీటి సమస్యకు ముందస్తు చర్యలు..**

**-జనవరిలో తెనాలిలో నంది నాటకోత్సవాలు**

గుంటూరు సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గుంటూరు జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. అమరజీవి జలధార, జల్‌జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయడంతోపాటు అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గుంటూరు జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్.ఎన్. శంకరన్ హాలులో శుక్రవారం నిర్వహించిన జిల్లా సమీక్షా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, మాధవి, శ్రవణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ సాయికాంత్‌వర్మ, మునిసిపల్ కమిషనర్ మయూర్ అశోక్‌తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ఎరువుల లభ్యత, పంటల మద్దతు ధర, నిత్యావసర వస్తువుల ధరలు, కౌలు రైతుల సమస్యలు, జల్‌జీవన్ మిషన్-2.0 పనులు, ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ, సూపర్ సిక్స్ పథకాల అమలు తదితర అంశాలపై సమీక్షించారు.సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అమరజీవి జలధార ప్రాజెక్టు రెండో దశ పనులను వేగంగా పూర్తి చేయాలని, జల్‌జీవన్ మిషన్-2.0 పనుల్లోనూ జాప్యం లేకుండా చూడాలని సూచించినట్లు చెప్పారు.

**-పింఛన్లకు 50,527 దరఖాస్తులు**

జిల్లావ్యాప్తంగా కొత్త పింఛన్ల కోసం ఇప్పటివరకు 50,527 మంది దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు. వీటిలో ప్రాథమికంగా 1,081 దరఖాస్తులను ఆమోదించినట్లు అధికారులు వెల్లడించారని చెప్పారు. పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హౌస్‌హోల్డ్ సర్వేకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం ఇప్పటికే పరిష్కరించిందని తెలిపారు.

**-91,178 టన్నుల ధాన్యం కొనుగోలు**

జిల్లాలో ఇప్పటివరకు 13,657 మంది రైతుల నుంచి 91,178 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మంత్రి వెల్లడించారు. పొన్నూరు నియోజకవర్గంలో అత్యధికంగా ధాన్యం సేకరణ జరిగిందన్నారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించినట్లు చెప్పారు. ఎరువులను బ్లాక్‌మార్కెట్‌కు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసినట్లు తెలిపారు.

**-రూ.168 కోట్లతో దీపం ప్రయోజనాలు**

దీపం పథకం కింద ఐదు దశల్లో రూ.168 కోట్ల మేర లబ్ధి చేకూరిందని మంత్రి తెలిపారు. 20,25 ,565 మందికి ఈ పథకం ద్వారా ప్రయోజనం అందినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు.

**-తెనాలిలో నంది నాటకోత్సవాలు**

కళారంగానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నాటక రంగం, కళాకారులు నిర్లక్ష్యానికి గురయ్యారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కందుకూరి, ఉగాది కళారత్న, గుర్రం జాషువా, బోయి భీమన్న, గిడుగు రామమూర్తి పంతులు పేర్లతో పురస్కారాలు అందిస్తోందన్నారు.



సినిమా, టీవీ, నాటక రంగాలకు అవార్డులు అందించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సానుకూలంగా ఉన్నారని చెప్పారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మరో రెండు రోజుల్లో వెలువడే అవకాశం ఉందన్నారు. జనవరిలో గుంటూరు జిల్లా సాంస్కృతిక ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా తెనాలి వేదికగా 'నంది నాటకోత్సవాలు' నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జనవరి నాటికి అవార్డుల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.జిల్లా సమీక్షా సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన ప్రజా సమస్యలకు ప్రాధాన్యమిచ్చి పరిష్కరించాలని, శాఖల మధ్య సమన్వయం పెంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో అర్హులకు ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.అంతకుముందు జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష కమిటీ సమావేశాలు జరిగాయి. ప్రజాప్రతినిధులు, బ్యాంకింగ్ అధికారులు పాల్గొని జిల్లాలో ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ పాఠశాల పై విద్యార్థులకు అవగాహన

**-మున్సిపల్ కమిషనర్ బేబీ**

ఆత్మకూరు సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ పాఠశాల అనే కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని జి. పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో పాఠశాల డైరెక్టర్ సాయి ప్రణీత్, ప్రధానోపాధ్యాయులు చాంద్ భాష అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ ఎస్. బేబీ పాల్గొన్నారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ సాయి ప్రణీత్, హెడ్మాస్టర్ చాంద్ భాషలు మున్సిపల్ కమిషనర్ బేబీని దృశ్యాలువా తో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థుల తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేసుకోవాలని, మన చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మనం తినే పదార్థాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని,




సీజనల్ లో వ్యాధులు ప్రబలకుండా ఉండాలి అంటే పలు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్లాస్టిక్ కవర్ల వాడకం, పేపర్ కప్పులు పేపర్ ప్లేట్లు వాడకం తగ్గించాలని, వీటివల్ల అనేకమైన దీర్ఘకాలిక రోగాలు వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఏఈ ఓబులేసు, మేనేజర్ ఆర్. మోహన్ నాయక్, వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సిబ్బంది విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# నల్లమలఅడవుల్లో ఫారెస్ట్ బీట్ అధికారులకు వన్యప్రాణి సంరక్షణపై రాష్ట్రస్థాయి శిక్షణ





**-ప్రకృతితో నిండిన పర్యావరణం పరిరక్షణ**
**-శ్రీశైలం- నాగార్జునసాగర్ పెద్దపులుల అభయారణ్యంలో శిక్షణ**
**-ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్లు ఏసీఎఫ్ లు శ్రీనివాసులు, రామారావు**

ఆత్మకూరు సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

నాగార్జునసాగర్–శ్రీశైలం పులుల అభయారణ్యం పరిధిలోని ఆత్మకూరు అటవీ డివిజన్ లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లకు వన్యప్రాణి సంరక్షణపై రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మూడు రోజులపాటు కొనసాగే శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు చెందిన 29మంది ఫారెస్ట్ బీట్ అధికారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ కోర్స్ డైరెక్టర్లు ఏసీఎఫ్ శ్రీనివాసులు, ఏసీఎఫ్ రామారావు, నాగలూటి రేంజ్ అధికారి లక్ష్మి కుమారి నల్లమల టైగర్ రిజర్వు ఫారెస్ట్ లో అటవీశాఖ అమలు చేస్తోన్న వన్యప్రాణి, పెద్దపులుల సంరక్షణ, అవసరమైన సమయాల్లో వైల్డ్ లైఫ్ రెస్క్యూ ఆపరేషన్ ప్రక్రియ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. శు



క్రవారం వైల్డ్ లైఫ్ రెస్క్యూ ఆపరేషన్ సమయంలో వైల్డ్ అనిమల్స్ ను ఏలా రక్షించాలి అనేదానిపై వైల్డ్ లైఫ్ వైద్యులు వెస్లీ, జుబేర్ లు ఎక్యూప్ మెంట్ ఆధారంగా వివరించారు. నల్లమల అడవి ప్రాంత ంలో శిక్షణ తీసుకుంటే రాష్ట్రంలో ఏ అడవి ప్రాంతం లో అయినా విధులు నిర్వహించవచ్చని తెలిపారు నల్లమల్లలో ఎన్నో అందాలు దాగి ఉన్న పర్యావరణం, ప్రకృతి అందాలు, వన్య ప్రాణుల సంరక్షణ ఎంతో ప్రాధాన్యతగా ఉంటుందని శిక్షణ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్లు బీట్ అధికారులకు తెలియజేశారు

# యువత భవితకు భరోసా ముఖాముఖికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటన







నంద్యాల సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత భవితకు భరోసా ఇచ్చేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రత్యేక చొరవతో రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు చేపడుతున్న పథకాలు, నూతన భారీ పరిశ్రమల ఏర్పాటు, ఆధునిక టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి పథకాలు, ఆధునిక శిక్షణ తదితర అంశాలు విద్యార్థులకు వివరిస్తూ, యువత తన సొంత కాళ్ళపై నిలబడుతూ, తోటి యువకు ఉపాధి ఇచ్చేలా తయారు కావాలని పిలుపు నిస్తూ, యువతలో చైతన్యం కోసం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం సుడిగాలి పర్యటనలు చేశారు. శుక్రవారం బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన "యువత భవితకు భరోసా" ముఖాముఖి కార్యక్ర మంలో పాల్గొని విద్యార్థులు, యువతతో నేరుగా ముచ్చటించారు.యువత ఆశయాలు, వారి విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై వారితో మా ట్లాడి, వారి అభిప్రా యాలు, సమస్యలను తెలుసు కున్నారు. మధ్యాహ్నం పాణ్యం ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో నిర్వహించిన "యువత భవితకు భరోసా" ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా విద్యా ర్థులు, యువతతో నేరుగా ముచ్చటించి వారి ఆశయా లు, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై చర్చించారు. వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుని, భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి ఎదగడానికి అవసరమైన అవకాశాలపై వారితో మాట్లాడారు. శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూ రు మండలం పార్నపల్లె గ్రామంలోని ప్రభుత్ విద్యాసంస్థల్లో యువత భవితకు భరోసా ముఖా ముఖి నిర్వహించారు. నేటి యువత స్వశక్తితో సమాజంలో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహ కారం ఎలా తీసుకోవాలి, ఏ ఏ పథకాలు ఉన్నాయి, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, యువత పోటీ తత్వంలో నిలిచేందుకు ఆధునిక శిక్షణ ఎలా అందుకోవాలి అన్న అంశాలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. విద్యార్థుల నుంచి కూడా సలహా లు, సూచనలు తీసుకోవడం విద్యార్థులు ముందు ఒందాలని తెలియజేశారు

# అంకాళమ్మ వారికి విశేష పూజలు

శ్రీశైలం సెప్టెంబర్18 వార్త సాక్ష్యం

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో గ్రామదేవత అంకాళమ్మ వారికి శుక్రవారం ఆలయ అధికారుల పర్యవేక్షణ లో అభిషేకం, విశేష పూజలను నిర్వహించి శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషార్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించ బడ్డాయి శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబ డుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయా నికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబ డింది. ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూప మేనని మన ఆర్షవాఙ్మ యం చెబుతోంది. చతుర్భు జాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన దమరుకం ఉండగా, ఎడమ వైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకృ తురాలైనా కర్ణాభర ణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుం ది. కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేం దుకు ముందుగా మహాగణ పతిపూజ నిర్వహించి లోకకల్యా ణాన్నికాం క్షిస్తూ అర్చకస్వా ములు సంకల్పా న్నిపఠిం చారు. అనం తరం పంచా మృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధో దకం, పుష్పోదకం, జలముతో విశేషఅభి షేకం అర్చనలు నిర్వహించారు



## మున్సిపల్ రంగంలో ప్రైవేటీ కరణ విధానాలను ఉపసంహరించాలి - సిఐటీయు

**-హైకోర్టు తీర్పు ప్రకారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి**



ఆత్మకూరు సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

మున్సిపల్ రంగంలో ప్రైవేటీ కరణ విధానాలను ఉపసంహరించాలి, హైకోర్టు తీర్పు ప్రకారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ రంగంలో ప్రైవేటుకరణ విధానాలను ఉపసంహరించాలని ధర్నా చేసి మున్సిపల్ శానిటేషన్ ఇన్ స్పెక్టర్ జీవన్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ రంగాన్ని ప్రైవేటు కరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. మున్సిపల్ రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం వలన మున్సిపల్ కార్మికులు ఇబ్బందులకు గురవుతారు. పని భారం పెరుగుతుందని తెలిపారు. స్ట్రీట్ లైట్ విభాగంలో టెండర్ ప్రక్రియ నిలిపివేయాలి. మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సమ్మె ఒప్పంద హామీలు అమలు చేయాలన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో 2016 నుంచి పెండింగ్లో ఉన్న పీఎఫ్ మున్సిపల్ కార్మికుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు వీరన్న, ఏపీ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు గొడుగు రాజు, సువర్ణమ్మ, నాగన్న, హోసన్న, రవి, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆహార విషయంలో జాగ్రత్త




కొత్తపల్లి, సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న పిల్లల ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు కుమారి, నాగేశ్వరమ్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని జి వీరాపురం గ్రామంలో జాతీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లలకు అందిస్తున్న ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. పిల్లలకు అన్నం పెట్టేముందు నిర్వాహకులు చేతులు శుభ్రంగా కడుక్కొని పిల్ల చేతులను కూడా శు భ్రంగా కడిగి ఆహారం ఇవ్వాలి అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మహిళలతోపాటు చిన్నారులు కూడా ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అంగన్వాడి కేంద్రాలకు సాధ్యం అన్నారు. తాజా వేడిగా వండిన ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలి అన్నారు. వంటలు చేస్తున్న సమయంలో వంటగదని శుభ్రం చేసుకుని తాజా కూరగాయలతో పాటు కూరగాయలు కడిగి వంటలు చేయాలి అన్నారు. అలాగే మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళలకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మహిళలు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

నరసరావుపేట, సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం



వినాయక చవితి మహోత్సవాల సందర్భంగా పట్టిచెరుకూరు మండలం కొర్నెపాడు గ్రామంలో బాలగణేష్ యూత్ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు, విద్యార్థులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలగణేష్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A9153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

## ఈవీఎం గోడౌన్లపై కలెక్టర్ తనిఖీ



నరసరావుపేట, సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి.. రికార్డుల నిర్వహణకు ఆదేశం రానున్న మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, బ్యాలెట్ బాక్సుల భద్రతపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆదేశించారు. నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్లను శనివారం త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్లలో భద్రపరిచిన ఎన్నికల సామగ్రి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోడౌన్ల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, తాళాలు, సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఈవీఎంల భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గోడౌన్ పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావివ్వరాదని ఆదేశించారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికలకు అవసరమైన ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, బ్యాలెట్ బాక్సులు ప్రస్తుతం ఎన్ని అందుబాటులో ఉన్నాయనే వివరాలను కూడా ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామగ్రికి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, గోడౌన్లలోని భద్రతా వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి అద్దయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నాగిరెడ్డి, తహసీల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారుద.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్



బాపట్ల, సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (గ్రా-4) కార్యాలయంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే స్వయంగా అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను, ఇబ్బందులను ఓపికగా అడిగి తెలుసు కున్నారు. ప్రజలు అందించిన వినతులపై సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా అధికారులు స్పందించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## బాపట్లలో ఉచిత హోమియో వైద్య శిబిరం




బాపట్ల, సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

బాపట్ల జిల్లాలోని రెడ్‌క్రాస్ సొసైటీ భవనంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో ఉచిత హోమియో వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్, జిల్లెలమూడి ప్రభుత్వ హోమియో వైద్యురాలు డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి, అనంతరం ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధులతో పాటు దీర్ఘకాలంగా తగ్గని మొండి వ్యాధులకు ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాపట్ల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి శుక్రవారం నిర్వహించే ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ల్యాడ్స్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రయోజనం అందించాలి





-పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి గడువులోగా పూర్తి చేయాలి.

-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

ఎంపీ ల్యాడ్స్ నిధులతో మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, మంజూరైన ప్రతిపాదనలు, పనుల ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ పనులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, ఎంపీ ల్యాడ్స్ (MPLADS) నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరైన పనుల అమలులో అనవసర జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. పెండింగ్ పనుల వివరాల కోసం ప్రజాప్రతినిధులు, ప్రజలు వారాల తరబడి వేచి ఉండే పరిస్థితి ఉండకూడదన్నారు. పనులు చేపట్టడంలో స్థానిక సమస్యలు, ఇతర కారణాలతో జాప్యం జరుగుతున్నట్లయితే వాటిని అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు లేదా సంబంధిత ఏజెన్సీలు పనులు చేపట్టడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే కారణాలను స్పష్టంగా గుర్తించి, అవసరమైన నోటీసులు జారీ చేయాలని సూచించారు. నిర్ణీత వ్యవధిలో పనులు ప్రారంభించని లేదా పూర్తి చేయని పనులను నిబంధనల మేరకు రద్దు చేసి, ప్రజలకు అత్యవసరంగా అవసరమైన ఇతర అభివృద్ధి పనులకు నిధులను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

-పెండింగ్ వంతెనల పనులపై ప్రత్యేక దృష్టి.

ముచ్చుమర్రి ప్రాంతంలో మధ్యలో నిలిచిపోయిన వంతెన పనులపై సమీక్షిస్తూ, బిల్లుల చెల్లింపులు తదితర సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కరించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచించారు. నంద్యాల పట్టణంలోని బీసీ హాస్టల్ భవనాలకు అవసరమైన కొత్త అంచనాలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణకు అవసరమైన గార్బేజ్ కలెక్షన్ వాహనాలు, ట్రాక్టర్లు తదితర వాహనాల కొనుగోలుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.

-ఎంపీ ల్యాడ్స్ కింద రూ.14.70 కోట్లతో 197 అభివృద్ధి పనులు - కలెక్టర్ రాజకుమారి

ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి సంవత్సరానికి రూ.490 లక్షల చొప్పున మొత్తం రూ.14.70 కోట్లు నిధులు మంజూరైనట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ జి రాజ కుమారి వివరించారు. ఇప్పటివరకు 197 పనులను సిఫార్సు చేయగా, 196 పనులకు మంజూరు లభించిందన్నారు. మిగిలిన ఒక పనికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ నుంచి ఫీజిబిలిటీ నివేదిక అందిన అనంతరం మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంజూరైన పనుల్లో 20 పనులు ఎస్సీ ప్రాంతాల్లో, 6 పనులు ఎస్టీ ప్రాంతాల్లో, 170 పనులు ఇతర ప్రాంతాల్లో చేపట్టినట్లు వివరించారు. మంజూరైన 196 పనుల్లో ఇప్పటివరకు 113 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. పనుల అమలులో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా 48, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా 58, పంచాయతీరాజ్ పీఐయూ ద్వారా 59, నంద్యాల మున్సిపాలిటీ ద్వారా 2, కోవెలకుంట్ల మున్సిపల్ కమిషనర్ పరిధిలో 6 పనులు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.

ఎంపీ ల్యాడ్స్ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు పెండింగ్ పనుల కారణాలను గుర్తించి పరిష్కరించాలన్నారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయి, సంతృప్తికర ధ్రువీకరణ పత్రం అందిన అనంతరమే నిధుల చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సిపిఓ ప్రకాష్, పంచాయతీరాజ్ ఎస్సీ నాగరాజు లు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలపై పన్నుల భారం మోపుతున్న కూటమి ప్రభుత్వం - జీవో 198 రద్దు చేయాలి..సిపిఎం

ఆత్మకూరు సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

రాష్ట్రంలోని టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఘోరమైన నమ్మకద్రోహానికి పాల్ప డిందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్,ఏ సురేంద్ర, ఎన్ వీరన్నలు లు తీవ్రస్థాయిలో విమర్శించారు. సిపిఎం కార్యాలయంలో శుక్ర వారం జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు మాట్లా డుతూ.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆకాశమంత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు, ఇప్పుడు పట్టణ ప్రజల నడ్డి విరుస్తూ పన్నుల భారాన్ని మోపుతున్నారని మండిపడ్డారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల వేళ పాలకుల ప్రజావ్య తిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరుస్తూ, ఉద్యమా లను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

-అప్పుడు వ్యతిరేకించి.. ఇప్పుడు ఆమోదిస్తారా?

రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని దాదాపు 1.50 కోట్ల మంది పట్టణ ప్రజల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికొదిల ేసిందని విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజాకంటక ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని చట్ట సవరణ 44/2020, జీవో 198 లను నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రంగా వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ, నేడు అధికారంలోకి రాగానే అదే పన్నుల పెంపును యథాతథంగా కొనసాగించడం లజ్జాకరమని ఆరోపించారు. గత మూడేళ్లలో రూ.1,000 కోట్ల ఇంటి పన్నుల భారం వేయగా, ఈ ఏడాది ఏప్రిల్ నుండి మరో ?400 కోట్ల అదనపు భారాన్ని ప్రజలపై మోపారని దుయ్యబట్టారు. గత ఆరేళ్ల కాలంలో రాష్ట్రంలో ఇంటి పన్నులు ఏకంగా 131 శాతం పెరగడం పాలకుల దోపిడీకి నిదర్శనమని గణాంకాలతో సహా ఎండగట్టారు. దొడ్డిదారిన 'యూజర్ ఛార్జీల' బాదుడు. పైకి చెత్త పన్నును రద్దు చేశామని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వం, లోపాయికారీగా జీవో 673 ద్వారా 'యూజర్ ఛార్జీల' పేరుతో దొడ్డిదారిన మళ్లీ చెత్త పన్ను వసూలు చేసేందుకు కుట్ర పన్నిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు ముగియగానే ఈ వసూళ్లను అధికారికంగా ప్రజలపై రుద్దడానికి రంగం సిద్ధం చేశారని హెచ్చరించారు.

-పాలకులారా జవాబు చెప్పండి, సిపిఎం డిమాండ్లు..




ఇంటి పన్నులు విచ్చలవిడిగా పెంచేందుకు కారణమైన జీవో 198, చట్ట సవరణ 44/2020 ని తక్షణమే రద్దు చేయాలన్నారు. యూజర్ ఛార్జీలు, చెత్త పన్ను పునరుద్ధరణ కోసం తెచ్చిన జీవో 673 తో పాటు 196, 197 జీవోలను తక్షణమే ఉపసంహ రించుకోవాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే పట్టణ ప్రజలకు ఇచ్చిన అన్ని ఎన్నికల హామీలను నెరవేర్చి, ఆ తర్వాతే కూట మి నాయకులు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలను పన్నుల పేరుతో పీల్చి పిప్పి చేస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరినీ ఏకం చేసి, సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని నేతలు స్పష్టం చేశారు.

# నారా లోకేష్ పై అనుచిత పోస్టులు

-చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

చేబ్రోలుసెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉద్దేశించి సోషల్ మీడియాలో అనుచిత, అభ్యంతం కర పోస్టులు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చేబ్రోలు పోలీస్‌స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సోషల్ మీడి యా వేదికగా చేసిన వ్యాఖ్యలు, పోస్టుల కు సంబం ధించిన వివరాలను పోలీసు లకు అందజేసిన వారు, సంబంధిత వ్యక్తులను గుర్తించి కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. పోస్టుల వెనుక ఉన్న వ్యక్తుల వివరాలను సాంకేతికంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.



VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# శ్రీశైలం మల్లన్న సేవలో- శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



-ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేను ఆహ్వానం పలికిన ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలం సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

అష్టాదశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యేకు శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాజగోపురం వద్ద ఆలయ వేద అర్చక స్వాములు, అధికారులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. దర్శన అనంతరం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి శ్రీ స్వామి, అమ్మవార్ల గర్భాలయంలో



ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భ్రమరాంబ అమ్మవారి ఆలయ ప్రాకారం లోని మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, అర్చక స్వాములు తీర్థప్రసాదాలను సమర్పించారు. దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, లడ్డూ




ప్రసాదాలతో పాటు శ్రీశైల మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్ల శోభాయమానమైన జ్ఞాపికన అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ శ్రీశైలం ఇంచార్జి వై.యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రమణ లతో పాటు దేవస్థానం అధికారులు, అర్చక బృందం మరియు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు

# నంద్యాలలో వినాయక నిమజ్జనం, శోభాయాత్రకు గణనాథుడు





-ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు

-న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎం డి ఫరూక్

-జిల్లాలో ప్రశాంత వాతావరణంలో అన్ని శాఖల సమన్వయంతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహణ

-జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

-వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు సహకరించాలి

-అనుమతించిన మార్గాలు, సూచించిన క్రమాన్ని పాటించాలి : జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

నంద్యాల ,సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

నంద్యాల పట్టణంలో వినాయక నిమజ్జ ఉత్సవం శోభాయాత్రను వైభవంగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందనీ న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎం డి ఫరూక్ తెలిపారు. శుక్రవారం నంద్యాల పట్టణం వినాయక నిమజ్జనం సందర్భంగా చిన్న చెరువు నందు పరిపాలన వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక, PMMFO NGO environment protection వినయ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంత్రివర్యులు మాట్లాడుతూ.. వినాయక నిమజ్జ కార్యక్రమం సందర్భంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర అంశాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలు అన్ని పండుగలను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకునేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వినాయక నిమజ్జన ఉత్సవం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు గణేష్ నిమజ్జనోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, డీఎస్పీ, పోలీసు అధికారులు మరియు వివిధ శాఖల అధికారులకు మంత్రివర్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత వినాయక నిమజ్జనం లాగ ఈ సారి శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా ముగిసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వినాయక ఉత్సవ నిర్వాహకులు, భక్తులు మరియు ప్రజలు అధికారులకు సహకరించి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గత ఐదు రోజులుగా వినాయక వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయని అన్నారు. ఐదు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా చిన్న సంఘటన కూడా చోటు చేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవం దిగ్విజయంగా సాగడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా క్షేత్రస్థాయిలో ఉంటూ 5 రోజుల పాటు నిమజ్జనోత్సవ కార్యక్రమాలను మరియు శాంతిభద్రతలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా పర్యవేక్షించారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం మరియు వినాయక ఉత్సవ సమితి సభ్యులు, నగర ప్రజలు సమన్వయంతో బాధ్యతగా వ్యవహరించి ఉత్సవాలను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేశారు. తుపాన్ ప్రభావం నుండి ఉపశమనం లభించదని, రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని వినాయకుడునీ కోరుకున్నానని తెలిపారు. వర్షాలు పడితేనే రబీ పంటలతో పాటు ఇతర పంటలు బాగా పండి రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికీ ఎదగాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు ఇప్పటివరకు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నంద్యాల పట్టణంలో వినాయక చవితి వేడుకలకు సంబంధించి 3, 4వ రోజులలో దాదాపు 70 శాతం వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు.. 5వ రోజు కూడా మిగిలిన విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోయినప్పటికీ, నిమజ్జన కార్యక్రమాలకు అవసరమైన నీటి సదుపాయాన్ని అందుబాటులో ఉంచేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో చర్యలు చేపట్టారని తెలిపారు. అన్ని శాఖల సమన్వయం, పోలీసు యంత్రాంగం పటిష్టమైన పర్యవేక్షణతో ఇప్పటివరకు నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని అన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు కూడా ప్రశాంతంగా పూర్తయ్యేందుకు ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలన్నారు. ఉత్సవ కమిటీలు ముందస్తుగా తీసుకున్న అనుమతులకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని, పోలీసు శాఖ సూచించిన నిర్దేశిత మార్గాల్లోనే శోభాయాత్రలు నిర్వహిస్తూ, నిర్ణయి ంచిన క్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్‌కు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు అధికా రులు, సిబ్బంది సూచనలను పాటించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు, ప్రజాప్రతి నిధులు, అధికారులు మరియు పోలీసు యంత్రాంగం సమన్వయంతో వ్యవహరిస్తే వినాయక చవితి ఉత్సవాలను మరింత ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించవచ్చు అన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

-పీజీఆర్ఎస్‌లో అర్జీల స్వీకరణ..

-క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం



మార్టూరు, సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలోనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన 'ఒక నెల.. ఒక నియోజకవర్గం.. నాలుగు పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా పర్చూరు నియోజకవర్గం మార్టూరులో నిర్వహించిన ప్రత్యేక పీజీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీలపై అదే రోజు సంబంధిత అధికారులు అర్జీదారులతో కలిసి క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. 2027 మార్చి నాటికి జిల్లాలో రెవెన్యూ సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రానికి దూర ప్రాంతాల నుంచి ప్రజలు రావాల్సిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల వారీగా ప్రత్యేక పీజీఆర్ఎస్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్టూరు మండలంలో చుక్కల భూములు, 22-ఏ జాబితా, దేవాదాయ భూములకు సంబంధించిన సమస్యలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అనుభవంలో ఉన్న రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, 22-ఏ భూములు, దేవాదాయ భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు ఈ నెల 21న జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్‌లో అర్జీలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. భూములకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు అందుబాటులో ఉన్న రిజిస్ట్రేషన్, రెవెన్యూ పత్రాలను తీసుకురావాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాలు, గ్రామ సచివాలయా ల్లోనూ అర్జీలు అందజేయవచ్చని తెలిపారు. వచ్చే శుక్రవారం నాటికి వీలైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మార్టూరు మండలంలోని నాలుగు గ్రామాలకు సంబంధించిన భూ సమస్యలను సీసీఎల్ఏకు పంపించామని, వాటి పరిష్కారానికి కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. దీర్ఘకాలంగా రైతుల అనుభవంలో ఉన్న దేవాదాయ, చుక్కల, 22-ఏ భూముల సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులకు భూ హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్టూరు మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి డీఎఫ్ఎం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. గ్రానైట్ పరిశ్రమలకు వెళ్లే రెండు రహదారుల నిర్మాణానికి అవసరమైన నిధులను డీఎఫ్ఎం ద్వారా మంజూరు చేసి సమస్య పరిష్కరించాలని సూచించారు. కేంద్ర విద్యాలయం, నవోదయ పాఠశాల ఏర్పాటుకు అవసరమైన భూమిని కేటాయించడంతో పాటు ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేక పీజీఆర్ఎస్‌లో వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను అధికారులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో లవన్న, డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, డీపీఓ ఎల్. ప్రభాకర్‌రావు, డీఆర్‌డీఏ, డ్వామా, ఏపీఎంఐపీ, ల్యాండ్ అండ్ సర్వే, వ్యవసాయ, పశు సంవర్ధక, రిజిస్ట్రేషన్, సాంఘిక సంక్షేమ, జీఎస్‌డబ్ల్యూఎస్, నైపుణ్యాభివృద్ధి తదితర శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# సూర్యలంకలో రేపు బీచ్ క్లీనింగ్

-500 మంది వాలంటీర్లతో నిర్వహణ

బాపట్ల, సెప్టెంబర్ 18 వార్త సాక్ష్యం



పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సూర్యలంక బీచ్‌లో ఈనెల 19న బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన హైబ్రిడ్ సమావేశంలో కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షించారు. కోస్టల్ గార్డ్, కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా ఉదయం 7 నుంచి 8.30 గంటల వరకు బీచ్‌లో పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కోస్టల్ గార్డ్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది వాలంటీర్లు పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలని ఆదేశించారు. మత్స్యకారులు, డ్వాక్రా మహిళలను భాగస్వాములను చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కోస్టల్ గార్డ్ కమాండెంట్ సంకేత్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజశేఖర్, డీపీఓ ప్రభాకర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బిజినెస్

## భారత్‌లో ఐఫోన్ 18 ప్రో హాట్ సేల్ 28 శాతం పెరిగిన అమ్మకాలు



టెక్ దిగ్గజం యాపిల్ నుంచి నూతనంగా విడుదలైన ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ మోడళ్లకు భారత మార్కెట్లో విశేష స్పందన లభిస్తోంది. గతేడాదితో పోలిస్తే ధరలు పెరిగినప్పటికీ, తొలి విడత విక్రయాల్లో 15 నుంచి 28 శాతం వృద్ధి నమోదైనట్లు రిటైలర్లు, మార్కెట్ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. శుక్రవారం నుంచి యాపిల్ తన ఆన్‌లైన్ స్టోర్, ఆరు రిటైల్ అవుట్‌లెట్లు, అధీకృత విక్రయ కేంద్రాల ద్వారా ఈ ఫోన్ల విక్రయాలను చేపట్టింది. లాంచింగ్ రోజే స్టోర్లకు సరఫరా చేసిన స్టాక్ మొత్తం అమ్ముడైపోయిందని, తదుపరి సరఫరా కోసం కొత్త కేటాయింపులు జరుగుతున్నాయని రిటైలర్లు తెలిపారు. ఈ ఏడాది ఐఫోన్ 18 బేసిక్ మోడల్ విడుదల కాకపోవడంతో, వినియోగదారుల దృష్టి మొత్తం ప్రో మోడళ్లపైనే కేంద్రీకృతమైంది. "ప్రాథమిక అంచనాల ప్రకారం ఐఫోన్ 17 ప్రోతో పోలిస్తే ఐఫోన్ 18 ప్రో మోడల్‌కు గిరాకీ గణనీయంగా ఉంది. ముఖ్యంగా 'బర్గుండీ' రంగు, అధిక స్టోరేజ్ వేరియంట్లకు విశేష ఆదరణ లభిస్తోంది" అని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ డైరెక్టర్ తరుణ్ పాఠక్ పేర్కొన్నారు. ఐఫోన్ 18 ప్రో (256జీబీ) ప్రారంభ ధర రూ. 1,64,900 కాగా, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ (256జీబీ) ధర రూ. 1,74,900గా ఉంది. ఎంపిక చేసిన బ్యాంకు కార్డులపై యాపిల్ రూ. 7,000 వరకు క్యాష్‌బ్యాక్ అందించడంతో పాటు, పాత ఫోన్ ఎక్స్ఛేంజ్‌పై రూ. 10,000 వరకు ట్రేడ్-ఇన్ టాప్-అప్ ఆఫర్లను ఇస్తోంది. ఇదిలా ఉండగా, యాపిల్ తొలి ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ 'ఐఫోన్ డ్యుయో' అక్టోబర్ 23 నుంచి భారత్ మార్కెట్‌లో అందుబాటులోకి రానుందని అంచనా.

## రూ.11.99 లక్షలకే టాటా సియెర్రా- కొత్త 'లెజెండ్ సిరీస్'లో ఏమేం మారాయంటే?



టాటా మోటార్స్ సియెర్రా లైనప్‌లో కొత్త వేరియంట్ సిరీస్‌ను తీసుకొచ్చింది. 'సియెర్రా లెజెండ్ సిరీస్' పేరుతో విడుదల చేసిన ఈ కొత్త శ్రేణి ఎక్స్‌షోరూమ్ ధర రూ. 11.99 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ప్రీమియం ఇంటీరియర్, సౌకర్యాలు, టెక్నాలజీని మరిన్ని వేరియంట్లలో అందుబాటులోకి తీసుకురావడమే దీని లక్ష్యం. లెజెండ్ సిరీస్‌లో స్మార్ట్+ ఎల్, ప్యూర్ ఎల్, ప్యూర్ ఎల్(ఓ), ప్యూర్+ ఎల్, అడ్వెంచర్+ ఎల్ వేరియంట్లు ఉన్నాయి. ప్రతి వేరియంట్‌లో ముందున్న వేరియంట్ ఫీచర్లను కొనసాగిస్తూ అదనంగా కొన్ని సౌకర్యాలను అందించారు. దీంతో కొనుగోలుదారులు తమ అవసరానికి తగ్గట్టు క్రమంగా అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. స్మార్ట్+ ఎల్ నుంచి లెదర్ సీట్లు, లెదర్ డోర్ ట్రిమ్స్, ఆర్మ్ రెస్ట్‌లు, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, ఆటో ఫోల్డింగ్ ఓఆర్‌వీఎంలు, 17 అంగుళాల స్టీల్ వీల్స్, రూఫ్ రైల్స్ ఉన్నాయి. భద్రత విషయంలో ఆరు ఎయిర్‌బ్యాగ్స్, ఈఎస్‌పీ, ఆల్ వీల్ డిస్క్ బ్రేకులు, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఆటో హోల్డ్ వంటి ఫీచర్లు స్టాండర్డ్‌గా ఇచ్చారు. ప్యూర్ ఎల్‌లో టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్, 8-స్పీకర్ ఆడియో, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, రియర్ కెమెరా, క్రూజ్ కంట్రోల్, డ్రైవ్ మోడ్స్, టీపీఎంఎస్, 17 అంగుళాల అల్లాయ్ వీల్స్ లభిస్తాయి. ప్యూర్+ ఎల్‌లో ఫుల్ లెదర్ ఇంటీరియర్, 6-వే పవర్డ్ డ్రైవర్ సీట్, బాస్ మోడ్, డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, వెనుక యూఎస్‌బీ-సీ ఛార్జర్ల వంటి సౌకర్యాలు ఉన్నాయి. టాప్ వేరియంట్ అడ్వెంచర్+ ఎల్‌లో 360 డిగ్రీ హెచ్‌డీ సరౌండ్ వ్యూ, బ్లైండ్ స్పాట్ వ్యూ, ఫ్రంట్ పార్కింగ్ సెన్సర్లు, ఎల్ఈడీ ఫాగ్ ల్యాంప్స్, సూపర్‌గ్లైడ్ సస్పెన్షన్, వివిధ టెర్రైన్ మోడ్స్, వైర్‌లెస్ ఛార్జింగ్, కూల్డ్ గ్లోవ్‌బాక్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. పవర్‌ట్రెయిన్‌లో మాత్రం మార్పులేదు. 1.5 లీటర్ పెట్రోల్, 1.5 లీటర్ డీజిల్, 1.5 లీటర్ టీజీడీఐ ఇంజిన్లు అందుబాటులో ఉంటాయి.

## సోలార్ స్టార్టప్‌లో గూగుల్, బిల్ గేట్స్ పెట్టుబడి.. రోబోలతో ఫామ్‌ల నిర్మాణం!



సౌర విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్న ఒక స్టార్టప్‌పై టెక్ దిగ్గజాలు పెట్టుబడుల వర్షం కురిపించాయి. రోబోల సహాయంతో అత్యంత వేగంగా సోలార్ ఫామ్‌లను నిర్మించే కాలిఫోర్నియాకు చెందిన 'ప్లాంటెడ్' అనే స్టార్టప్ తాజాగా 31.8 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 265 కోట్లు) నిధులను సమీకరించింది. ఈ పెట్టుబడులు పెట్టిన వారిలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌కు చెందిన 'బ్రేక్‌త్రూ ఎనర్జీ వెంచర్స్' వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉండటం గమనార్హం. సాధారణంగా సోలార్ ఫామ్‌లను నిర్మించాలంటే భూమిని చదును చేయడం అత్యంత ఖర్చుతో కూడిన, నెమ్మదిగా సాగే ప్రక్రియ. అయితే, ప్లాంటెడ్ సంస్థ రోబోలను ఉపయోగించి ఎగుడుదిగుడుగా ఉన్న సహజసిద్ధమైన భూభాగాల్లో కూడా సులభంగా సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తోంది. ప్రతి ప్యానెల్‌కు రోబోలు విడివిడిగా స్తంభాలను అమరుస్తాయి, తద్వారా భూమిని చదును చేయాల్సిన అవసరం ఉండదు. ఈ వినూత్న విధానం ద్వారా తక్కువ విస్తీర్ణంలోనే రెట్టింపు విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని, నిర్మాణ సమయం కూడా గణనీయంగా తగ్గుతుందని కంపెనీ వెల్లడించింది. గత ఏడాది 10 మెగావాట్ల ప్రాజెక్టులను పూర్తి చేసిన ఈ సంస్థ, ఈ ఏడాది 100 మెగావాట్ల సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే దాదాపు 20 గిగావాట్లకు పైగా ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇటీవలే ఒక డేటా సెంటర్ కోసం కేవలం 10 నెలల కాలంలోనే 28 మెగావాట్ల ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసింది. తాజాగా సమీకరించిన నిధులతో తమ రోబోల సంఖ్యను పెంచుకోవడంతో పాటు, 'సేజ్' అనే తర్వాతి తరం రోబోను ఈ ఏడాదిలోనే లాంచ్ చేయాలని ప్లాంటెడ్ యోచిస్తోంది. డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో, వేగవంతమైన సౌర విద్యుత్ ఉత్పత్తికి డిమాండ్ పెరగడంతో ఇటువంటి సాంకేతికతలకు విశేష ప్రాధాన్యం ఏర్పడింది.

## మరో 15 రోజుల్లో తేలనున్న అగార్కర్ భవితవ్యం.. క్లారిటీ ఇచ్చిన బీసీసీఐ కార్యదర్శి



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ భవిష్యత్తుపై నెలకొన్న ఉత్కంఠకు త్వరలో తెరపడనుంది. అగార్కర్ పదవీకాలంపై మరో 15 రోజుల్లోగా నిర్ణయం తీసుకుంటామని బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా స్పష్టం చేశారు. శుక్రవారం జరిగిన 95వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అజిత్ అగార్కర్ 2023 జులైలో చీఫ్ సెలక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతడి పదవీకాలంలో భారత జట్టు అద్భుత విజయాలు సాధించింది. టీమిండియా 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరడంతో పాటు, 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, స్వదేశంలో ఈ ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్ టైటిళ్లను గెలుచుకుంది. అక్టోబర్ 4తో అగార్కర్ పదవీకాలం ముగియనుండగా, 2027 వన్డే ప్రపంచకప్‌కు జట్టు సన్నద్ధమవుతున్న తరుణంలో బీసీసీఐ ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీనిపై సైకియా మాట్లాడుతూ.. "ఈ రోజు సమావేశంలో ఏ ఒక్క వ్యక్తి గురించీ చర్చ జరగలేదు. ఇంకా 15 రోజుల సమయం ఉంది. తగిన సమయంలో నిర్ణయం తీసుకుని, మీకు తెలియజేస్తాం" అని వివరించారు. అంపైర్లకు, రిఫరీలకు తీపికబురుఈ సమావేశంలో దేశవాళీ అంపైర్లు, మ్యాచ్ రిఫరీల ఫీజులను భారీగా పెంచుతూ బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. 2017-18 సీజన్ తర్వాత ఫీజులను పెంచడం ఇదే ప్రథమం. గతంలో ఉన్న ఇాం, ఇా, దీ, జ కేటగిరీల స్థానంలో ఇప్పుడు ఇా, దీ, జ, ఐ అనే కొత్త నిర్మాణాన్ని తీసుకొచ్చినట్లు సైకియా తెలిపారు. దీని ద్వారా వారి రోజువారీ ఫీజులు గణనీయంగా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, మ్యాచ్ అధికారుల్లో జవాబుదారీతనం పెంచేందుకు మెరిట్ ఆధారిత ప్రమోషన్లు, డిమోషన్ల విధానాన్ని కూడా ప్రవేశపెట్టారు. "ప్రతిభ కనబరిచిన పది మంది అంపైర్లను పైస్థాయికి ప్రమోట్ చేస్తాం. అదే సమయంలో, ఉన్నత స్థాయిలో ఉండి సరిగా రాణించని పది మందిని కింది స్థాయికి డిమోట్ చేస్తాం" అని సైకియా స్పష్టం చేశారు. ఇతర కీలక అంశాలుబోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా రాంచీలో జరగాల్సిన టెస్టు వేదిక మార్పుపై వస్తున్న వదంతులను సైకియా ఖండించారు. "ఆ టెస్టుకు ఇంకా ఆరు నెలల సమయం ఉంది. వేదిక మార్పుపై మాకు ఎలాంటి అభ్యర్థనలు రాలేదు" అని ఆయన తెలిపారు. అలాగే, జూనియర్ సెలక్షన్ కమిటీ కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, క్రికెట్ సలహా కమిటీ ఇంటర్వ్యూలు నిర్వహించిన తర్వాత 10-15 రోజుల్లో కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. కేంద్ర క్రీడల చట్టంపై మాట్లాడుతూ.. క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి అధికారిక నోటిఫికేషన్ వచ్చాకే తదుపరి చర్యలు ఉంటాయని, అక్టోబర్ 27న సుప్రీంకోర్టులో దీనిపై వివరణ ఇస్తామని సైకియా వెల్లడించారు.

## ఇండియా-పాకిస్థాన్ క్రికెట్ వివాదంపై కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు



భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై టీమిండియా దిగ్గజం కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ ఆటగాళ్లతో కరచాలనం చేసే విషయంలో భారత ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా, క్రీడాకారులు దాన్ని తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశాడు. ప్రభుత్వ ఆదేశాలను శిరసావహించడం మినహా ఆటగాళ్లకు మరో మార్గం లేదని తేల్చి చెప్పాడు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ ఆటగాళ్ల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. పాక్ క్రీడాకారులతో కరచాలనం చేయడానికి, ఆ దేశ అధికారుల చేతుల మీదుగా ట్రోఫీలు అందుకోవడానికి భారత ఆటగాళ్లు నిరాకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కపిల్ దేవ్ స్పందిస్తూ "పాకిస్థానీ ఆటగాళ్లతో షేక్ హ్యాండ్ చేయకూడదని భారత ప్రభుత్వం ఆదేశిస్తే, ఆటగాళ్లు దాన్ని కచ్చితంగా అనుసరించాల్సిందే. ప్రభుత్వం చెప్పినట్లు వినడం వారి బాధ్యత" అని పేర్కొన్నాడు. గత రెండు ఆసియా కప్‌లలోనూ ఇదే వైఖరి కొనసాగిన విషయాన్ని గుర్తుచేశాడు. మహిళల ఆసియా కప్ విజేతగా నిలిచిన అనంతరం భారత జట్టు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి నిరాకరించన సంగతి తెలిసిందే. మరోవైపు, పాకిస్థాన్ మాజీ ప్రధాని, మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై కపిల్ దేవ్ ఆందోళన వ్యక్తం చేశాడు. రాజకీయ వైరుధ్యాలు ఉన్నప్పటికీ, ఆయన పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరాడు. "కనీసం ఇమ్రాన్ ఖాన్ పట్ల మానవత్వం చూపండి. ఆయనకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నదే మా కనీస డిమాండ్" అని కపిల్ విజ్ఞప్తి చేశాడు.

# స్పోర్ట్స్

## రొనాల్డో అభిమానులకు శుభవార్త రిటైర్మెంట్ ఇప్పట్లో లేనట్టే!



పోర్చుగీస్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో తన అంతర్జాతీయ కెరీర్‌పై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరదించాడు. త్వరలో జరగబోయే యూఈఎఫ్ఏ నేషన్స్ లీగ్ మ్యాచ్‌ల కోసం పోర్చుగల్ కొత్త హెడ్ కోచ్ జార్జ్ జెసస్ ప్రకటించిన జట్టులో అతనికి చోటు లభించింది. దీంతో రొనాల్డో అంతర్జాతీయ ఫుట్‌బాల్ నుంచి తప్పుకోవడం లేదని స్పష్టమైంది. ఇటీవల జరిగిన 2026 ఫిఫా ప్రపంచకప్‌లో, ప్రీక్వార్టర్ ఫైనల్ లో స్పెయిన్ చేతిలో పోర్చుగల్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఆ టోర్నమెంట్ తర్వాత రొనాల్డో తన అంతర్జాతీయ భవిష్యత్తుపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. అదే తన చివరి ప్రపంచకప్ అని సూచించినప్పటికీ, అంతర్జాతీయ ఫుట్‌బాల్ నుంచి రిటైర్మెంట్ మాత్రం ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో, అతని కెరీర్‌పై తీవ్రమైన చర్చ నడిచింది. తాజాగా కోచ్ జెసస్ ప్రకటించిన జట్టులో రొనాల్డో పేరు ఉండటంతో ఈ ఉత్కంఠకు తెరపడింది. ప్రపంచకప్ నిష్క్రమణ తర్వాత రాబర్టో మార్టినెజ్ స్థానంలో జార్జ్ జెసస్‌ను పోర్చుగల్ ఫుట్‌బాల్ సమాఖ్య కొత్త కోచ్‌గా నియమించింది. గతంలో సౌదీ అరేబియా క్లబ్ అల్-నసర్‌కు కోచ్‌గా పనిచేసిన జెసస్‌కు, రొనాల్డోతో మంచి పరిచయం ఉంది. వీరిద్దరి ఆధ్వర్యంలో గత సీజన్‌లో ఆ క్లబ్ లీగ్ టైటిల్ కూడా గెలుచుకుంది. అయితే, తన ఆధ్వర్యంలో రొనాల్డోకు ఎలాంటి ప్రత్యేక ప్రాధాన్యత ఉండదని జెసస్ స్పష్టం చేశాడు. "జట్టుకు ఎంపికైన ఆటగాళ్లందరూ నాకు సమానమే. రొనాల్డో బాగా ఆడితే జట్టులో ఉంటాడు, లేదంటే ఉండడు. నేను అందరినీ ఇదే విధంగా చూస్తాను" అని విలేకరులతో అన్నాడు.

# సీఎం విజయ్ కుమారుడి దర్శకత్వంలో సందీప్ కిషన్ 'సిగ్మా' ట్రైలర్ విడుదల






యంగ్ హీరో సందీప్ కిషన్ నటిస్తున్న తాజా చిత్రం 'సిగ్మా'. ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. యాక్షన్, అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి తమిళనాడు సీఎం విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ దర్శకత్వం వహించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దర్శకుడిగా జేసన్‌కు ఇదే తొలి చిత్రం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.విడుదలైన ట్రైలర్‌ను బట్టి ఇదొక స్టైలిష్ యాక్షన్, ట్రెజర్ హంట్ మూవీ అని స్పష్టమవుతోంది. భారీ యాక్షన్ సన్నివేశాలు, ఛేజింగులు, నిధి అన్వేషణకు సంబంధించిన విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. యాక్షన్, అడ్వెంచర్‌తో పాటు కాస్తంత హాస్యం కూడా జోడించినట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన కథానాయికగా ఫరియా అబ్దుల్లా నటిస్తోంది. రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తయినట్లు చిత్రబృందం ప్రకటించింది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన 'సిగ్మా', ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలను మరింత పెంచింది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా పంపిణీ హక్కులను ప్రముఖ సంస్థలైన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ (కోస్తాంధ్ర, తెలంగాణ), ఎన్వీఆర్ సినిమా (సీడెడ్) దక్కించుకోవడం విశేషం.

## సీఎం విజయ్‌పై నాని ప్రశంసలు

## 'పాన్ ఇండియా' ట్యాగ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు

నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్' ప్రచారంలో భాగంగా చెన్నైలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో నాని చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ రాజకీయ ప్రయాణంపై స్పందించిన నాని... విజయ్‌కి ప్రజల్లో ఉన్నది కేవలం స్టార్‌డమ్ మాత్రమే కాదని, దశాబ్ద కాలంగా ఆయన సంపాదించుకున్న ప్రజల నమ్మకమని కొనియాడారు. తమిళనాడు ప్రజలు విజయ్‌ను తమ ఇంటి సభ్యుడిగా భావిస్తారని, శాసనసభలో ఆయన మాట్లాడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చూశానని, అవి ఎంతో అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. రాబోయే కాలంలో కూడా ఆయన పరిపాలన ఇలాగే కొనసాగాలని, ప్రజల నమ్మకం నిజం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఇదే సమావేశంలో 'పాన్ ఇండియా' బిరుదుపై నాని తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఒక హిందీ సినిమా ఘనవిజయం సాధిస్తే దానిని సాధారణంగా 'హిందీ సినిమా' అని మాత్రమే పిలుస్తారని, అదే దక్షిణాది సినిమాలు విజయం సాధిస్తే మాత్రం 'పాన్ ఇండియా సినిమా' అనే ప్రత్యేక లేబుల్ వేయడం తనకు నచ్చదని స్పష్టం చేశారు. తన చిత్రాలను కూడా అలా పిలవద్దని ఆయన ఆకాంక్షించారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన 'ది ప్యారడైజ్' సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



## "మగవాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుండు" శ్రుతి హాసన్ ఇలా అనేసిందేంటి?



"మగవాళ్లకు కూడా నెలసరి (పీరియడ్స్) వస్తే ఎంత బాగుండు! కనీసం అప్పుడైనా మా కాంట్రాక్టులలో అధికారికంగా 'పీరియడ్స్ సెలవులు' అని రాసేవారేమో" అంటూ ప్రముఖ నటి శ్రుతి హాసన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. మహిళలు ముఖ్యంగా సినీ రంగంలో పనిచేసే వారు పీరియడ్స్ సమయంలో ఎదుర్కొనే శారీరక, మానసిక ఇబ్బందుల గురించి ఆమె బహిరంగంగా మాట్లాడారు. నటి సోహా అలీ ఖాన్ నిర్వహిస్తున్న ఓ పాడ్‌కాస్ట్‌లో శ్రుతి ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తాను పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్) అనే ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నానని, దీనివల్ల పీరియడ్స్ సమయంలో తీవ్రమైన నొప్పిని ఎదుర్కొంటానని ఆమె వెల్లడించారు. కెరీర్ తొలినాళ్లలో షూటింగ్ సెట్‌లో ఈ నొప్పి గురించి ఎవరితోనూ చెప్పుకోలేకపోయానని గుర్తుచేసుకున్నారు. ఒకవైపు ఈ అంశంపై మాట్లాడటం నిషిద్ధం అని భావించడం, మరోవైపు ఇబ్బందిగా ఉండటంతో మౌనంగా భరించేదాన్నని తెలిపారు. "కొన్ని రోజులు నేను చాలా నీరసంగా కనిపించేదాన్ని. నా ఎనర్జీ లెవెల్స్ పడిపోయేవి. కానీ, దర్శకులు గానీ, ఇతరులు గానీ నాలో ఆ మార్పును గమనించినా అసలు కారణం వారికి తెలిసేది కాదు" అని శ్రుతి వివరించారు.అయితే, ఓ సంఘటన తన ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసిందని శ్రుతి తెలిపారు. తన సహనటుడికి మోకాలికి సర్జరీ అయినప్పుడు, షూటింగ్ సిబ్బంది మొత్తం అతనికి అనుకూలంగా ఏర్పాట్లు చేసి, చాలా జాగ్రత్తగా చూసుకున్నారని చెప్పారు. అది చూశాక, తన ఆరోగ్య సమస్య గురించి కూడా ధైర్యంగా మాట్లాడాలని నిర్ణయించుకున్నానని అన్నారు.ఆ తర్వాత మొదటిసారి ఓ దర్శకుడికి తన ఆరోగ్య పరిస్థితిని వివరించానని, ఆయనకు కూడా కూతురు ఉండటంతో తన బాధను వెంటనే అర్థం చేసుకున్నారని శ్రుతి గుర్తుచేసుకున్నారు. "ఆయన సానుకూల స్పందనతో మా మధ్య సంభాషణ తీరే మారిపోయింది. సెట్‌లో వాతావరణం మరింత స్నేహపూర్వకంగా మారింది. ఆ తర్వాత నుంచి నా ఇబ్బందిని ధైర్యంగా చెప్పగలుగుతున్నాను" అని ఆమె పేర్కొన్నారు.శ్రుతి వ్యాఖ్యలకు సోహా అలీ ఖాన్ కూడా మద్దతు తెలిపారు. ఒకవేళ మగవాళ్లకు పీరియడ్స్ వస్తే, ఎవరు ఎక్కువ బ్లీడ్ అయ్యారు, ఎవరి ట్యాంపూన్ సైజు పెద్దది అనే విషయాల్లో వారు పోటీ పడేవారేమోనని సరదాగా వ్యాఖ్యానించారు. ఇక శ్రుతి సినిమాల విషయానికొస్తే, గతేడాది రజినీకాంత్‌తో కలిసి నటించిన 'కూలీ' చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ. 518 కోట్లు వసూలు చేసినా మిశ్రమ స్పందనలు అందుకుంది. ఇటీవల 'పెద్ది' చిత్రంలో ఓ పాటలో ఆమె కనిపించారు. ప్రస్తుతం ఆమె విజయ్ సేతుపతితో కలిసి తమిళంలో 'ట్రైన్', దుల్కర్ సల్మాన్‌తో తెలుగులో 'ఆకాశంలో ఒక తార' చిత్రాల్లో నటిస్తున్నారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.